RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 11 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 83


2లో

## బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో కార్యక్రమం

# రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 16 న కనిగిరి లో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు

### - ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామి



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్10):

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తుది శ్వాస వరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాజీలేని పోరాటాలను కొనసాగించి రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 16 వ తేదీ కనిగిరి పట్టణంలో నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా లతో పాటు శాసన సభ్యులు, ఎంపీ, జిల్లా అధికారులను కలిసి స్వయంగా ఆహ్వానించినట్లు వారు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్క నెలలో ఒక్కొక్క జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా మొదటగా ఆ మహనీయుడు జన్మించిన నాటి నెల్లూరు జిల్లా నేటి ప్రకాశం జిల్లాలో ఉన్న కనిగిరి ప్రాంతంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని వారన్నారు. నాడు తమిళనాడు రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని మద్రాస్ నగరంలో 56 రోజుల పాటు నిర్విరామంగా ఆమరణ దీక్ష ఫలితమే నాడు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా జరుగుతున్న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలకు జిల్లాలోని ఆర్యవైశ్యుల తో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పార్టీలకు, వర్గాలకు రహితంగా పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ డూండి రాకేష్,ఆర్యవైశ్య సంఘం నాయకులు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ లు కోరారు.

## అటవీ శాఖ రేంజ్ అధికారికి జైలు శిక్ష, జరిమానా




అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 10):

ప్రస్తుతం మార్కాపురం అటవీశాఖ రేంజ్ అధికారిగా కొనసాగుతున్న వరప్రసాద్ కు జైలు శిక్ష, జరిమానా విధించడం సంచలనం అయింది. గతంలో పనిచేసిన సూళ్లూరుపేట అటవీశాఖ మహిళా ఉద్యోగిని పై లైంగిక వేధింపుల నేపథ్యంలో కేసు నమోదైంది. అప్పటి లైంగిక కేసులో బుధవారం సూళ్ళూరుపేట సివిల్ జడ్జ్ ఎస్. అనిల్ కుమార్ తీర్పు ఇవ్వడం జరిగింది. రేంజ్ అధికారి వరప్రసాద్ కు మూడు నెలలు జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

### స్టే ఇచ్చారు: అటవీశాఖ అధికారి

ప్రస్తుత మార్కాపరం రేంజి ఆఫీసర్ గా పని చేయుచున్న బొడ్డు వరప్రసాద్ గతంలో నేలపట్టు బర్డ్ శాంక్షరీలో రేంజి ఆఫీసర్ గా పనిచేసి ఉన్నారు . ఒక కేసుకు సంబంది 3 నెలల శిక్ష మరియు 5000 జరిమానా విధింపును నిలుపుదల చేస్తూ గౌరవ న్యాయమూర్తి వారు నిన్నటి రోజునే అదే కోర్టు వారు స్టే ఇవ్వట మైనది,దీనితో పై కోర్టుకు అప్పీలుకి వెళ్లి తగిన న్యాయాన్ని పొందే అవకాశం కల్పించటమైనది, పైకోర్టు లో తనకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుంది అని రేంజి ఆఫీసర్ విశ్వాసం వ్యక్తపరచారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఆకస్మిక తనిఖీ



అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్10):

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మావతి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం కాన్పుల గది ఫార్మసీ, ల్యాబ్ అన్ని విభాగాలు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తపరిచినారు. అనంతరం డాక్టర్ జగదీష్ తో ప్రతి సచివాలయం పరిధిలోను ఎండలు ఎక్కువగా ఉన్నందున ఓఆర్ఎస్ కార్నర్స్ ఏర్పాటు చేయాలని ప్రతి సచివాలయ పరిధిలో ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎన్సిడిసీడీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని గర్భవతులను సకాలంలో గుర్తించి వైద్య సేవలు అందించాలని ప్రతి గర్భవతి తప్పకుండా ప్రాథమికఆరోగ్య కేంద్రంలోని కాన్పు అయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్, సుభాని ల్యాబ్ టెక్నీషియన్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో కార్యక్రమం

**మొదటి పేజి తరువాయి**

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్10): బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్కాపురం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు ఆధ్వర్యంలో గావ్ చలో కార్యక్రమంలో భాగంగా పల్లెకుపోదాం కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మండలం నికరంపల్లె గ్రామంలో బిజెపి నాయకులు పర్యటించడం జరిగింది. రచ్చబండ కార్యక్రమం నిర్వహించి అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సచివాలయాన్ని గ్రామంలో ఉన్న పురాతన శివాలయాన్ని సందర్శించి దేవాలయంలో స్వచ్ఛ భారత్ నిర్వహించి సచివాలయంలో ఉన్న వెల్ఫేర్ ఆఫీసర్ వసుంధరతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేదవారికి అందేటట్లు చూడాలని మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి పివి కృష్ణారావు సూచించారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అనే నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి మద్రిపూడి రామకృష్ణ, సానికొమ్ము , వెంకటేశ్వర రెడ్డి, ఎస్సీ సెల్ నాగరాజు, మండల ఉపాధ్యక్షులు చదలవాడ సుబ్బారెడ్డి,ఆఫీస్ ఇంచార్జి దండ బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాటమరాజు ఆలయ కమిటీ చైర్మన్ గంగరాజు కు ఘన సత్కారం



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్10): నియోజక వర్గంలోనీ కంభం లో కాటమరాజు స్వామి ఆలయం నూతన కమిటీని సమావేశంలో పదవీ స్వీకరణ చేసిన అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ ను,గౌరవాధ్యక్షులు పల్లెబోయిన వెంకటరాజు యాదవ్ ను,ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యాదవ మహా సంఘం అధ్యక్షులు మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు కేతం శ్రీనివాస్ యాదవ్,కొత్తపల్లి వెంకటేశ్వర్లు యాదవ్ నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా ఎంపికైన గుమ్మ గంగరాజు యాదవ్ మాట్లాడుతూ మార్కాపురం డివిజన్లోని యాదవులందరూ ఐక్యంగా నిలబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి యాదవులు అందరి మద్దతు క్రోడీకరించి యాదవుల ఏకైక దేవాలయం కాటంరాజు గంగాభవాని దేవతల దేవాలయాన్ని రాష్ట్రంలోనే తలమానికంగా నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ ఒక్కొక్కరు 50 వేల రూపాయలు చొప్పున 25 మంది శాశ్వత చందా దారులుగా పేర్లు నమోదు చేసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండి రాజగోపాల్, డాక్టర్ కృష్ణమూర్తి, రాజు,ఎర్రయ్య, రాజశేఖర్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్,అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, నాగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ పై అవగాహన కార్యక్రమం



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్10): ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ నుండి అయోడిన్ మీద అవగాహన కార్యక్రమం లో భాగంగా ఆశ వర్క్, అంగన్వాడి సిబ్బంది, వయోజన బాల,బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలు ఇచ్చే తల్లులు కు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా రాయవరం గ్రామంలో జడ్ పి హెచ్ ఎస్ స్కూలు పిల్లలకు ఐ జి డి సంస్థ నుండి పిల్లలకు డిజిటల్ తరగతుల బోధన నిమిత్తము విలువైన స్మార్ట్ బోర్డ్ ను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సమక్షంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ జి డి ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల డెవలప్మెంట్టీమ్ టిమ్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాసులు, క్షేత్ర స్థాయి సిబ్బంది టి. రంగ లక్ష్మి,యం.నారాయణమ్మ దివ్య, అరుణ జ్యోతి, రేవతి, పాఠశాల హైడ్ మాస్టర్ టి. రామకృష్ణ, పాఠశాల సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.







అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# ఏ పి బ్రాహ్మణ కార్యవర్గ సభ్యులుగా వాడేల కృష్ణ ప్రసాద్

అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్10): ఏ పి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గం తర్లుపాడు గ్రామం కు చెందిన ప్రకాశం జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ వాడేల కృష్ణ ప్రసాద్ ను, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వాడేల ను ఈ సందర్భంగా పలువురు బ్రాహ్మణ సభ్యులు అభినందించారు.

# బదిలీపై వెళ్తున్న ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ కు ఘన సన్మానం





అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్10):పట్టణంలోని రైల్వే స్టేషన్ నందు ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై గుంతకల్ డివిజన్ కు వెళ్తున్న కేకే ఎండి అల్తాఫ్ హుస్సేన్ ను స్టేషన్ సూపరిండెంట్లు, రైల్వే ఉద్యోగులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ నందు ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గా గిద్దలూరు రైల్వే స్టేషన్ నందు చేరినప్పటి నుండి ఇప్పటి వరకు సుమారు ఒకటిన్నర సంవత్సరం ఎనలేని సేవలను అందించారని, డ్యూటీ ని సక్రమంగా నిర్వర్తించే వారిని, పేద వారికి సహాయం చేసే గుణం కలిగిన దాత అని, మంచి మనసున్న వ్యక్తి అని, సౌమ్యుడు అని కొనియాడారు. గిద్దలూరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అభివృద్ధి కోసం ఆయన తన వంతు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, తోటి సిబ్బందితో కలిసి మెలిసి పని చేసేవాడని, అల్తాఫ్ హుస్సేన్ లాంటి మంచి వ్యక్తి బదిలీ కావడం చాలా భాధాకరం గా వున్నా ఆయన గుంతకల్ డివిజన్ లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని దేవున్ని కోరుకుంటున్నామని వారు అన్నారు. గిద్దలూరు, నంద్యాల రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియచేశారు. సన్మానం అనంతరం అల్తాఫ్ హుస్సేన్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ లోని అన్ని శాఖల ఉద్యోగస్తులు, ఆర్పిఎఫ్ ఎస్ఐ పిచ్చిరెడ్డి, కానిస్టేబుల్ శేషయ్య, నాయబ్ రసూల్, ఎన్ ఆర్ కే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడా లో డిజిటల్ మ్యాపింగ్ డ్రైవ్



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్10): మార్కాపురం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పోషన్ పక్వాడ మహోత్సవాలలో భాగంగా గురువారం పోషన్ డిజిటల్ మ్యాపింగ్ డ్రైవ్ అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. వేములకోట అంగన్వాడీ కేంద్రాల లోని తల్లులను సమావేశం పరచి అవగాహన కల్పించుట జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సి డి పి ఓ సుశీలదేవి హాజరయ్యారు. అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ ట్రాకర్ మీద శిక్షణ ఇవ్వటం, పోషన్ ట్రాకర్ యాప్ లో స్వీయ నమోదులు గురించి వివరించారు. బరువుల గురించి అవగాహన కల్పించి పిల్లల అందరికి బరువులు ఎత్తు తీయటం జరిగినది. ఎస్ ఏ యం, యం ఏ యం పిల్లలకు,గర్భవతులకు స్క్రీనింగ్ టెస్ట్ లు చేయటం జరిగినది. ఎస్ ఏ యం లో ఒకరు యం ఏ యం లో ఒకరిని గమనించి వారికి 1000 డేస్ కేర్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎమ్ బుజ్జి, పి. అరుణకుమారి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యాదవ సంఘం యూత్ కమిటీ ఎన్నిక



అగ్నిన్యూస్, గిద్దలూరు (ఏప్రిల్10): గిద్దలూరు నియోజకవర్గం యాదవ సంఘం యూత్ కమిటీ ని గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శ్రీనివాసులు, ప్రధాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ వెంకటయ్య లు ఈ కార్యక్రమంలో పాల్గొని రాచర్ల మండలానికి యూత్ కమిటీని ఏర్పాటు చేసి సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.అధ్యక్షుడు గోమాసాని రంగస్వామి,గౌరవ అధ్యక్షులు రామకృష్ణ యాదవ్,నాగం శేఖర్ యాదవ్ ను కాంంద్ర నారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజేష్ యాదవ్,కార్యదర్శిగా గోర్ల పవన్ కుమార్ యాదవ్, సిహెచ్ రాజశేఖర్ యాదవ్ నాలి పిచ్చయ్య యాదవ్, కోశాధికారి చెవుల రాజశేఖర్ యాదవ్, గిద్దలూరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసులు, పి గంగయ్య యాదవ్ ఎం మహేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## ఐ టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై చర్యలు తీసుకోవాలి




– పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన వైసీపీ నాయకులు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్10): వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి భార్య భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సై చౌడయ్యని కలిసి వైసీపీ మండల నాయకులు గురువారం పిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి,సర్పంచ్ అరుణ బాయి,వైస్ ఎంపీపీ మందుల ఆది శేషు, సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వర రెడ్డి, వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాములు నాయక్, జెడ్పి కోఆప్షన్‌సయ్యద్ సాబిర్ బాషా,మండల కోఆప్షన్ సాదిక్, మాజీ ఎంపీపీ మూడమంచు బాల గురవయ్య,ఒంగోలు సుబ్బారెడ్డి,కోప్పర్తి ఓబుల్ రెడ్డి,యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నర్రెడ్డి వెంకటరెడ్డి,సయ్యద్ జబీయుల్లా, కందూరి గురు, కామిశెట్టి వెంకటేశ్వర్లు, రాంబాబు, మండల వైసీపీ నాయకులు ఉన్నారు.

## బీటీ పత్తి విత్తనాల షాపుల తనిఖీ



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్10): మండలంలో ఐదు విత్తనాల షాపుల్లో రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం గురువారం తనిఖీ లు నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బాల భాస్కర్, వ్యవసాయాధికారి జి మోహన్ లు తనిఖీ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం మూడు షాపులలో 10 బీటీ పత్తి రకాలలో ప్రభుత్వం చే నిషేదించబడిన హెర్బిసైడ్ ట్రేట్ కి సంబంధించిన టెస్ట్ ని నిర్వహించారు. ఈ పరీక్ష లో నెగెటివ్ రిజల్ట్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం డి బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులకు అమ్మకాల సమయంలో రసీదులు ఇవ్వాలని, రిజిస్టర్ లు ఎప్పటి కప్పుడు రాయాలని , స్టాక్ వివరాలు, ధరల వివరాలు కూడా అందుబాటులో ఉంచాలని డీలర్లను ను హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో మార్కాపూర్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నల్లగట్లలో బీజేపీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాము కార్యక్రమం



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్10): భారతీయ జనతా పార్టీ జాతీయ,రాష్ట్ర,జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం) కార్య క్రమం భారతీయ జనతా పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు ఆధ్వర్యం లో గిద్దలూరు లోని నల్లగట్ల గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తో కలసి వారికి అందుతున్న కేంద్ర పథకాలు గురించి(ప్రధాన మంత్రి ఆవాస యోజన,జల జీవన్,ఉచిత రేషన్,గ్రామీణ రహదారులు) తదితర పదకాల గురించి వివరించడం జరిగింది. అంతే కాకుండా అదే గ్రామము లో ఉన్న అంగన్వాడీ,ఎలిమెంటరీ స్కూల్ ను సందర్శించి పిల్లలకు అందుతున్న పోషక ఆహారము గురించి పిల్లల హాజరు గురించి పిల్లలకు మంచి ఆహారము అందించాలని,మంచి చదువు అందించాలని అధ్యాపకులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ రాచర్ల కాసులు, గిద్దలూరు పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ పాల్గొన్నారు.



## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం

అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్10): మండలంలోని గొల్లపల్లి గ్రామం లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ కృష్ణవేణి పోషణ్ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా గ్రామం లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్ వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ పోషణ్ పఖ్వాడా 2025 అనేది మహిళలు, పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించి పోషకాహార భారత్‌ను నిర్మించే దిశగా ఒక అడుగు అని భారత ప్రభుత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం లోని అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలు దేశవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రసూతి పూర్వ సంరక్షణ, సరైన పోషకాహారం, క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలకు ప్రాధాన్యత ఇవ్వటం,ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతిజ్ఞ చేయటం,సమతుల్య, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవటం, రోజూ 8 గ్లాసుల నీరు త్రాగాలి అని తెలిపారు. గర్భం దాల్చినప్పటి నుండి పిల్లల రెండవ పుట్టిన రోజు వరకు మొదటి 1,000 రోజులు శారీరక పెరుగుదల, మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమైనవనీ,ఈ సమయంలో, శిశువు శరీరం, మనస్సు అద్భుతమైన వేగంతో పెరుగుతాయనీ తెలిపారు. వారి భవిష్యత్ అభ్యాసం, రోగనిరోధక శక్తి, మొత్తం ఆరోగ్యానికి పునాది వేస్తాయన్నారు. ఈ సమయంలో మంచి పోషకాహారం, ప్రేమ, సంరక్షణ, ప్రారంభ అభ్యాస అనుభవాలు వారు ఆరోగ్యకరమైన, తెలివైన, సంతోషకరమైన వ్యక్తిగా ఎదగడానికి సహాయపడతాయని తెలిపారు.అందువల్ల పోషణ్ అభియాన్ జీవితంలోని మొదటి 1000 రోజులపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు.ఈ సంవత్సరం ఇతివృత్తాల ద్వారా పోషణ్ పఖ్వాడా 2025 తల్లుల పోషకాహారం యొక్క ప్రాముఖ్యత, సరైన తల్లిపాలు ఇచ్చే పద్ధతులు, బాల్యంలోని ఎదుగుదల, రక్తహీనతను నివారించడంలో సమతుల్య ఆహారం యొక్క పాత్ర గురించి కుటుంబాలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందనీ తెలిపారు. సాంప్రదాయ పోషక ఆహారాలను ప్రోత్సహించడం, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో, స్థానిక ఆహారాలు మెరుగైనఆరోగ్యానికి కీలకం అన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి శ్వేత, మహిళాపోలీస్ సత్తిభాయ్, అంగన్వాడీసిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## ఐ టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై పిర్యాదు చేసిన వైసీపీ నాయకులు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్10):వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి భార్య భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పెద్దారవీడు పోలీస్ స్టేషన్ లో గురువారం మండల వైస్సార్సీపీ వైసీపీ నాయకులు ఎస్సై. అనిల్ కుమార్ ని కలిసి పిర్యాదు చేసారు.ఈ కార్యక్రమంలో పెద్దారవీడు జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి , జిల్లా వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు వెన్న శివకృష్ణారెడ్డి, మండల యూత్ నాయకులు ఏరువా సేనా రెడ్డి, సర్పంచ్ ఆంగిరేకుల ఆదినారాయణ యాదవ్, మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ హర్షిత బాబీ



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్10): పట్టణంలోని 16 బ్లాక్ పరిధిలో గల అరుణోదయ స్కూల్ వద్ద ఉన్న అంగన్వాడి కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమంలో 16 వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రవికుమార్, అంగన్వాడి టీచర్లు సునీత, పద్మ, శ్రీదేవి, ఏఎన్ఎం మాధవి, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



## ఏపీలో వచ్చే జూన్ నుంచి రేషన్ షాపుల్లో రాగులు పంపిణీ




అగ్నిన్యూస్,అమరావతి(ఏప్రిల్10): ఏపీలో వచ్చే జూన్ నెల నుంచి రేషన్ షాపుల్లో రాగులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బియ్యానికి బదులుగా రాగులను ఉచితంగా అందించనుంది. ప్రతి నెలా 20 కేజీల బియ్యం తీసుకునే కుటుంబం 2 కేజీల రాగులు కావాలంటే ఆ మేరకు బియ్యాన్ని మినహాయిస్తారు.ఇందుకు ఏటా 25వేల మెట్రిక్ టన్నుల రాగులు అవసరమవుతాయని అంచనా. ఆ మేరకురాగుల సేకరణకు టెండర్ జారీ చేసింది.

## వెలుగొండ పూర్తి చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం



అగ్నిన్యూస్,పుల్లలచెరువు(ఏప్రిల్10):మండల కేంద్రమైన పుల్లలచెరువు బస్టాండ్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతం పుల్లలచెరువుకు, శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో గల తీగలేరు కాలవను పుల్లల చెరువులో ఉన్న చిన్న కండలేరు చెరువు వరకు విస్తరించి,నిధులు విడుదల చేసి పనులు చేపట్టాలని, సాగు, త్రాగునీరు కోసం, కరువు కోరలు నుండి ప్రజలను విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతులంతా కలిసి ప్రభుత్వానికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కెవివి ప్రసాద్, నియోజక వర్గనాయకులు టిసిహెచ్ చెన్నయ్య, పయ్యావుల ప్రసాద్,గురునాధం, . కొర్లకుంట. రఘు, సర్పంచ్ ఓబులేష్, రాములు, రాధాకృష్ణ, రైతులు పాల్గొన్నారు.పోస్ట్ కార్డుల ద్వారా వెలుగొండ ప్రాజెక్ట్ ఆవశ్యకతను సీఎం కు నివేదించారు. కళాకారులు తమ గీతాల ద్వారా రైతుల గోడును వినిపించారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth
11 శుక్రవారం , ఏప్రియల్ 2025

# కేంద్ర పథకాల తోనే గ్రామాల్లో అభివృద్ధి



పల్లెకు పోదాం కార్యక్రమం లో బీజేపీ నాయకులు గుండారపు ఈశ్వర్

అగ్ని న్యూస్, పుల్లల చెరువు (ఏప్రిల్ 10): మండలం లోని నాయుడు పాలెం గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు నారు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి గుండారపు ఈశ్వర్, గ్రామంలో ఉన్న ప్రజలు, యువకులు అందరిని కలుపుకొని భారతీయ జనతా పార్టీ పేద ప్రజల కోసం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న వివిధ సమస్యల గురించి మరియు ముఖ్యంగా త్రాగునీటి సమస్యలు డ్రైనేజ్ సమస్యల వంటి వాటి గురించి తెలుసుకోవడం జరిగింది. రాబోయే కాలంలో గ్రామానికి సంబంధించిన సమస్యలపై పోరాటాలు నిర్వహించే పరిష్కారాలు చూపిస్తామని వారికి భరోసాను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నక్క యోగేశ్వరరావు,కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఐ టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై వైకాపా నాయకులు పిర్యాదు



అగ్ని న్యూస్, పుల్లల చెరువు (ఏప్రిల్10): వైసీపీ అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి భార్య భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ లో గురువారంమండల వైస్సార్సీపీ వైసీపీ నాయకులు, ఎస్సై ని కలిసి పిర్యాదు చేశారు. అనంతరంవైకాపా మహిళా నాయకురాలు ఉడుముల అరుణ మాట్లాడుతూ,అధికార టీడీపీ నాయకులు మహిళల పట్ల దారుణం గా వ్యవహరిస్తున్నారు అని విమర్శించారు. కిరణ్అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తక్కువ పెట్టుబడి.
# ఎక్కువ భూమి..
# అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

కంపెనీ డైరెక్టర్స్

మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)